జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం, మార్చి 25 2024 పేజీలు : 5



## వసంతాల కేళి
# రంగుల రంగోళి
### నేడు హోలీ పండుగ

మంథని, మార్చి 24 (ప్రజా జ్యోతి) భారత దేశంలో అతి ముఖ్యమైన పండుగ హోలీ. ఈ వేడుకను ఒక్కో ప్రదేశంలో ఒక్కోలా ఆనందోత్సహాలతో జరుపుకుంటారు. హిందూ సంప్రదాయంలో ప్రతి పండుగకు ఓ ప్రత్యేకత ఉంటుంది. ప్రతి పర్వదినానికి ప్రత్యేక నేపథ్యంతో పాటు వివిధ ప్రయోజనాలు ముడిపడి ఉంటాయి. అలాగే రంగుల పండుగ హోలీ కేవలం సంతోషకరమైన వేడుకలకు మాత్రమే పరిమితం కాదు. ఈ సంవత్సరం హోలీనీ 2024 మార్చి 25న జరుపుకొనున్నారు. హోలీ పండుగ అనేది ఆశీర్వాదాలు, కోరికలను నెరవేర్చుకోవడానికి సరైన సమయం. చిన్న పెద్ద అందరూ కలిసి

మిగతా 2లో..

## పశువులు విలవిల
**జిల్లా వ్యాప్తంగా పశు వైద్యుల ఖాళీలు...**
**ఉన్న ఒక వైద్యునికి అదనపు బాధ్యతలు..**



**సరైన సమయంలో చికిత్స అందక మూగ జీవాలు మృతి**

కోనరావుపేట మార్చి 24 (ప్రజాజ్యోతి):రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో ఒక పశు వైద్యశాల నిజామాబాద్ గ్రామంలో రెండవ పశు వైద్యశాల సుద్దాల గ్రామం లో ఒక సబ్ సెంటర్ ఉన్నాయి. వీటిలో సిబ్బంది కొరతతో వీటిని ఎప్పుడు చూసినా

మిగతా 2లో..

## ప్రాజెక్టులను ఎడారి చేసిన
# కాంగ్రెస్ ప్రభుత్వం

కరీంనగర్, మార్చి 24, (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వం పై బురదజల్లే నెపంతో మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగినాయనే సాకును చూపి ప్రాజెక్టులను ఏడారిగా మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టికొడుతుందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ లోని మానేరు కట్ట వద్ద ఆదివారం ఉదయం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మేయర్ సునీల్ రావులతో కలిసి మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. అనంతరం నీళ్లు అడుగంటి పోతున్న ఎల్ఎండి ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ గారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రైతురాజ్యం తెస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులను కన్నీరు పెట్టిస్తోందని దుయ్యబట్టారు. గోదావరి నదిలో రోజుకు 5వేల క్యూసెక్కుల నీళ్లు వృధాగా పోతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ వంద రోజుల్లో 50 టీఎంసీల వరకు నీరు వృధాగా సముద్రంలో కలిసిందని పేర్కొన్నారు...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ చివరినాటికి మేడిగడ్డ కుంగిన పిల్లర్ల వద్ద కాఫర్ డ్యాం నిర్మాణం చేసి ఉంటే ఇప్పుడు ప్రాజెక్టుల్లో నీళ్లు పుష్కలంగా ఉండి పంట పొలాలకు సాగునీళ్లు

మిగతా 2లో..

**గోదావరి నదిలో నీళ్లు వృధాగా పోతున్న పట్టింపు కరువు**

**సాగునీళ్లు లేక పొలాలు ఎండుతుంటే కన్నీరు పెడుతున్న రైతులు**

**కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్**



## కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం



**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

కోనరావుపేట మార్చి 24 (ప్రజాజ్యోతి):పార్లమెంట్ ఎన్నికలకు ముందు వేములవాడ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరుగా కొనసాగుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ మెరుగు నర్సయ్య,మాజీ ఉప సర్పంచ్ నిరంజన్ రావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు విరవెని తిరుపతి,తాళ్లపల్లి ముత్తయ్య గౌడ్ , సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే

మిగతా 2లో..

## పొన్నంకు వస్తున్న ఆదరణ చూసి
# ఓర్వలేక పోతున్న కౌశిక్ రెడ్డి

**పిచ్చి కూతలు కూస్తే ఊరుకునేది లేదు**

**పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్**




కరీంనగర్, మార్చి 24, (ప్రజా జ్యోతి):హుజూరాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో పీసీసీ కార్యదర్శి

మిగతా 2లో..

## పొన్నంకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక పోతున్న కౌశిక్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..
వైద్యుల అంజన్ కుమార్, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్‌ఏ మోసేన్, జిల్లా చేయడం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్కె సిరాజ్ హుస్సేన్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు అంజన్ కుమార్ మాట్లాడుతూ పాడి కౌశిక్ రెడ్డి ఒక రాజకీయ బ్రోకర్ అని పదవుల కోసం అధికార వ్యామోహంతో ఇప్పటికీ మూడు పార్టీలు మార్చిన కౌశిక్ రెడ్డి కేసిఆర్ విసిరిన కుక్క బిస్కెట్ తో సమానమని ఆ నియోజకవర్గానికి చెందిన బీసీ నాయకుని పై తెలంగాణ ఉద్యమ ద్రోహి అయినటువంటి కౌశిక్ రెడ్డిని కెసిఆర్ ఈటల రాజేందర్ పై ఉసిగొలిపిన కుక్కగా అభివర్ణించారు. పొన్నం ప్రభాకర్ ని ఉద్దేశించి ఆవేశం స్టార్ అని కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు స్పందించిన వైద్యుల అంజన్ కుమార్ పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పార్లమెంటు సాక్షిగా తన ఆవేశాన్ని చూపించడం ఆవేశంతో అభివృద్ధి వైపు ఆవేశంతో తిరుపతి రైలు, ఆవేశంతో మాత శిశు హాస్పిటల్, ఆవేశంతో ఎఫ్ఎం రేడియో, ఆవేశంతో కేంద్రీయ విద్యాలయం, బస్సులు ఇలా అభివృద్ధి జరిగిందని, ఒకానొక సందర్భంలో పొన్నం ప్రభాకర్ లాంటి నాయకులు పార్లమెంటులో ఉండడం గొప్ప విషయమని యువకుడైన పొన్నం ప్రభాకర్ పార్లమెంటు సాక్షిగా చేస్తున్న పోరాటాన్ని కెసిఆర్ అభినందించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభాకర్ ప్రజా సమస్యలపై సమాజంలో ప్రజాస్వామ్యంపై దాడి జరిగినప్పుడు ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు, ఉద్దేశపూర్వకంగా కొంతమంది రాజకీయ ప్రత్యర్థులు అభివృద్ధిలో ఆటంకాలు సృష్టించినప్పుడు తన ఆవేశాన్ని చూపిస్తారు తప్ప సామాన్యులపై ఎన్నడూ ఆ విధంగా ప్రవర్తించలేదు. ఎన్ ఎస్ వి ఐ జిల్లా అధ్యక్షునిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి రాష్ట్ర ఎన్ఎస్ఈఐ అధ్యక్షునిగా డీసీఎంఎస్ చైర్మన్గా మార్క్ఫెడ్ చైర్మన్ గా పార్లమెంటు సభ్యునిగా ఎన్నికై ఎంపీల ఫోరం కన్వీనర్ గా ఎన్నికై కష్ట కాలంలో పార్టీని విడకుండా కార్యకర్తలకు పార్టీకి విధేయుడుగా పనిచేసి నేడు అధిష్టానం ఆదేశాల మేరకు హుస్నాబాద్ నియోజకవర్గం నుండి గెలిచి ప్రజల ఆశీర్వాదంతో మంత్రిగా ఎదిగినారు తప్ప ఏనాడు పార్టీలు మారుస్తూ రాజకీయ బ్రోకరిజం వైపు కన్నెత్తి చూడని మచ్చలేని మనిషి పొన్నం ప్రభాకర్ అని కొనియాడినారు. కేసీఆర్ కూడా యూత్ కాంగ్రెస్ సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ నుండి, టిడిపి పార్టీ నుండి, ఇప్పుడు టిఆర్ఎస్ పార్టీ వరకు చేరినారని కానీ మా నాయకుడు పొన్నం ప్రభాకర్ ఒకటే పార్టీ, ఒకటే సిద్ధాంతం పేరుతో ఎంతో మంది యువ నాయకులకు స్ఫూర్తిగా రాజకీయాలలో రాణిస్తున్న గొప్ప నాయకుడు అని, ఆయన ఈ జిల్లాకు చెందిన వాడు కావడం ఈ జిల్లా ప్రజలందరికీ ఎంతో గర్వకారణం అని అన్నారు. కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రావాలనే కుతూహలంతో మా పార్టీ నాయకుల ఇండ్ల చుట్టూ ప్రదక్షిణలు చేసింది నిజం కాదా అని గుర్తు చేశారు. పార్లమెంటు ఎన్నికల ముందర నియోజకవర్గంలో తన ఉనికిని, తన పార్టీ ఉనికిని చాటుకునే ప్రయత్నంలో భాగంగానే, అభివృద్ధిలో, రాష్ట్ర రాజకీయాలలో రోజురోజుకీ పొన్నం ప్రభాకర్ గారు చేస్తున్న కృషిని ప్రజలలో వారికి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే కౌశిక్ రెడ్డి ఈ విమర్శలు ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. 35 సంవత్సరాల రాజకీయ జీవితంలో అవినీతి మచ్చలేని మా నాయకుడు పొన్నం ప్రభాకర్ గురించి మరొకసారి పిచ్చికూతలు కూస్తే నాలుక చీరేస్తామని వైద్యులు అంజన్ కుమార్ పాడి కౌశిక్ రెడ్డిని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు పాండురాల లింగమూర్తి, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులను ఎడారి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..
అందేవని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతతోనే యాసంగి సీజన్ లో పంటలు ఎండిపోయాయని అన్నారు.మేడిగడ్డ వద్దకాఫర్ డ్యాం కట్టి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను గాలికి వదిలేయడంతో సాగునీటితో పాటు కరీంనగర్ పట్టణ ప్రజలకు త్రాగునీటికి కూడా ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. బడి, గుడి తేలేని బండి సంజయ్ ఓట్లు ఎందుకు అడుగుతున్నారన్నారు. ఐదేళ్లలో బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధి కోసం ఏం చేశాడని ఇప్పుడు ప్రజలను ఓట్లు అడుగున్నాడని అన్నారు. ఐదేళ్లలో బండి సంజయ్ ఒక్క గుడి తేలేదని, ఒక్క నవోదయ పాఠశాల తేలేదని, వేములవాడ, కొండగట్టు ధర్మపురి, కాళేశ్వరం ఆలయాల అభివృద్ధి కోసం నయాపైసా నిధులు తేలేదన్నారు. నేను ,గంగుల



కమలాకర్ తో కలిసి అప్పటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి గారి దగ్గరకు వెళ్లి కరీంనగర్ లో టీటీడీ ఆలయం నిర్మాణం కోసం 25కోట్ల రూపాయలు మంజూరు చేయించి నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. 2014నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలో మనోహరబాద్ నుంచి కొత్తపల్లి వరకు రైల్వేలైన్ మంజూరి చేయించానని, కరీంనగర్ చుట్టుపక్కల నాలుగు జాతీయ రహదారులు తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. కరీంనగర్ ను స్మార్ట్ సిటీ జాబితాలో చేర్పించి ₹వెయ్యి కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలని, కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మానేరు వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఆనందం, నర్సింగరావు, విద్యాసాగర్ రెడ్డి, కార్పొరేటర్ లు దిండిగాల మహేష్, బుచ్చిరెడ్డి, అయిలేందర్ యాదవ్, తోట రాములు, సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మాజీ కార్పొరేటర్ ఏవి.రమణ,నాయకులు కర్ర సూర్యశేఖర్, జక్కుల నాగరాజు యాదవ్, శ్రీకాంత్, దూలం సంపత్ గౌడ్,రవినాయక్, సాయి, శ్రీవారి తదితరులు ఉన్నారు.

# వసంతాల కేళి రంగుల రంగోళి

మొదటిపేజీ తరువాయి..
హోలీ పండుగను సంతోషంగా ఆనందంగా జరుపుకుంటారు. ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ కేరింతలు కొడుతూ ఆటపాటలతో చేసుకుంటారు. వసంతాలతో రంగుల రంగేళి హోలీని దేశంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క లాగా జరుపుకుంటారు. అయితే మన దేశంలోని బర్సాన ప్రదేశం చాలా ప్రసిద్ధి ఇక్కడ హోలీ రోజున రాధా రాణి ఆలయంలో లాత్ మార్ అనే క్రీడను ఆడతారు. లాక్ మార్ హోలీలో కొన్ని వేల మంది సాక్షిగా స్త్రీలు పురుషులను కర్రలతో పడతారు అయితే పురుషులు మాత్రం ఆ లాటి దెబ్బలు తమపై పడకుండా దాలు లేదా కీళ్లతో తమను రక్షించుకుంటారు. మహిళలంతా హోలీ పాటలను పెద్దగా శ్రీ రాదే లేదా శ్రీకృష్ణ అంటూ పాడతారు. పరిశుద్ధమైన బ్రజ్ మండలం హోలీ పాటలను పాడుతారు. గ్రామం నుంచి వచ్చే పురుషుల కోసం మహిళలంతా కర్రలతో ఎదురుచూస్తూ ఉంటారు.ఆ పురుషులు ఊరిలోకి అడుగుపెట్టగానే లాఠీలతో తరుముతూ రంగులు పులుముతూ పరుగులు పెడుతూ సందడి చేస్తారు.ఈ సాంప్రదాయం శ్రీకృష్ణుడు గోపికల మధ్య జరిగిన కథకు అనుసంధానంగా చెప్పుకుంటారు.బర్సా నాలో చిన్న యుద్ధ పోటీలు పాటలు నృత్యాలు కార్యక్రమాలు నిర్వహించుకుంటారు.ఇక మరో ప్రదేశం అయిన మధుర సమీపంలో దౌజీ అనే గ్రామంలో హోలీ మరుసటి రోజు వేడుకలు నిర్వహించుకుంటారు.ఈ వేడుకల్లో పురుషులు స్త్రీలు రంగులు జల్లుకోవడంతోపాటు ఎంతో కోలాహలంగా ఈ వేడుకలు జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజు రాత్రి హోలిక దహన్ నిర్వహిస్తారు. కాగా ఈ ఏడాది హోలీ పండుగ సందర్భంగా చంద్రగ్రహణం ఏర్పడనుంది.



## మహమ్మద్ సమీనాకు డాక్టరేట్

సిరిసిల్ల, మార్చి 24, (ప్రజాజ్యోతి): సిరిసిల్లకు చెందిన మహమ్మద్ సమీనాకు ఆసియా కల్చర్ ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా వారు ఆదివారం హైదరాబాద్ లోని సిటీ కల్చర్ ఆడిటోరియంలో "డాక్టరేట్", "భారతీయ నారిశక్తి ఇంటర్నేషనల్ అవార్డ్" ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. కరోనా సమయంలో మహమ్మద్ సమీనా చేసిన విశిష్ట సేవలు, పరిసర గ్రామీణ ప్రాంతాలలో క్షయ వ్యాధి గ్రస్తులకు ఆహారం, పండ్ల పంపిణి, ఉచిత మందుల పంపిణీ, ఫ్రీ మెడికల్ సర్వీస్ లను, రోగులకు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా వారు "డాక్టరేట్", భారతీయ నారీశక్తి ఇంటర్నేషనల్ అవార్డ్ ప్రధానం చేసి సత్కరించారు. డాక్టరేట్ అవార్డ్ పొందిన సమీనాను పలువురు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం

మొదటిపేజీ తరువాయి..
ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ గతంలో ఇక్కడ ఓట్లతో గెలిచిన వారు ఎమ్మెల్యే పదవిని కేవలం వారి హోదాకు చిహ్నంగా వాడుకున్నారు.కానీ ఏనాడు కుడా ప్రజా సంక్షేమం గురించి ఆలోచించిన దాఖలలు లేవన్నారు.దేశంలో,రాష్ట్రంలో పేద ప్రజలకు కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు సాధ్యమని ప్రజలు



భావిస్తున్నారని అందుకే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ప్రజా పాలనకు పట్టం కట్టారని, దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. దానికి నిదర్శనమే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు జోరందుకున్నాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఇటీవల పార్టీలో చేరిన వారు పార్టీని బలోపేతం కోసం పనిచేయాలని, కొత్త పాత అనే తారతమ్యం లేకుండా కరీంనగర్ పార్లమెంట్ స్థానం గెలుపు కోసం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, తాళ్లపల్లి ప్రభాకర్, బొలగం కమలాకర్, అబ్దుల్ రషీద్,గొట్టే రుక్మిణి,చేపూరి గంగాధర్,చందనగిరి గోపాల్ బొర్ర రవీందర్, నాగండ్ల భూమేష్,బోయిన ఎల్లయ్య, బందెల సదానందం, మొహమ్మద్ అజీమ్, తదితరులు పాలుగోన్నారు.

## రామాలయ నిర్మాణానికిపదివేలు విరాళం అందజేసిన డాక్టర్ దంపతులు



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మార్చి 23 : కాల్వ శ్రీరాంపూర్ మండలంలోనిమోట్లపల్లి గ్రామంలోనూతనంగా నిర్మిస్తున్నరామాలయం కుడాక్టర్ కుమార్ దంపతులు10000ఆర్థిక సహాయాన్ని ఆదివారము రోజున అందజేశారు విరాళం అందజేసిన డాక్టర్నుగ్రామస్తులు అభినందించారుఈ కార్యక్రమంలోఎంపీటీసీబొలమల్ల కౌసల్య శంకరయ్య మాజీ సర్పంచ్ గొనేశాం ముద్దసాని రవి గాదర్ల వెంకటరాజం గౌడ్ ముద్దసాని రాజేశం ముద్దసాని సమ్మయ్య సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పశువులు విలవిల

మొదటిపేజీ తరువాయి..
తాళం వేసి ఉన్న వైద్యశాలలే దర్శనమిస్తున్నాయి. మండల కేంద్రంలో ఉన్న పశు వైద్యశాలలో ఒక డాక్టర్ ఒక కాంపౌండర్ ఒక అటెండర్ అవసరం ఉండగా కాంట్రాక్టు పద్ధతిన ఒక అటెండర్ వీధులు నిర్వహిస్తున్నారు. అలాగే నిజామాబాద్ గ్రామంలో పశు వైద్యులు నక్కల అంజిరెడ్డి, విధులు నిర్వహిస్తుండగా అటెండర్, పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే సుద్దాలలో ఒక కాంపౌండర్ అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏళ్ల తరబడి వేచి చూస్తున్న గత ప్రభుత్వం ఈ పోస్టులను ఎప్పుడు భర్తీ చేయలేదు దీంతో మండలంలో ఉన్న 9768 పాడి గేదేలు, ఆవులు ఎడ్లు పశుసంపదకు 37,608 గొర్రెలు మేకలకు 17314 పౌల్ట్రీ కి సంబంధించిన పశు సంపదకు సరైన సమయాల్లో ఆపదలో చికిత్స అందడం లేదని పాడి గేదే రైతులు అంటున్నారు. ఇటీవల నిమ్మపల్లి గ్రామంలో పాడి గేదేలను, ఆవులను కుక్కలు కరవ



డంతో సరైన సమయంలో వైద్యం అందకపోవడంతో తమ పశువులు మృతి చెందాయని రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. మండల పశువైద్యులుగా సేవలందిస్తున్న నక్కల అంజిరెడ్డి, గత మూడు సంవత్సరాలుగా జిల్లా కేంద్రంలో టెక్నికల్ ఆఫీసర్ గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. దీంతో మండలంలో పశువులకు మెరుగైన వైద్య సేవలు అందడం లేదని మూడు సెంటర్లలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు ఈ విషయంపై దృష్టి పెట్టి పోస్టులను భర్తీ చేసేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలో రెండు పశువైద్యశాలలు ఒక సబ్ సెంటర్ లు ఉన్నాయని పూర్తి స్థాయి సిబ్బంది లేరని కోనరావుపేట మండలం తో పాటు తాను గత మూడు సంవత్సరాలుగా జిల్లా కేంద్రంలో టెక్నికల్ ఆఫీసర్ గా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నానని ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తే పశువులకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని పశు వైద్యులు నక్కల అంజిరెడ్డి అన్నారు.

## హత్యా యత్నం కేసులు వ్యక్తి అరెస్ట్

వేములవాడ, మార్చి 24, (ప్రజాజ్యోతి): హత్యా యత్నం కేసులో న్యూ అర్బన్ కాలనీకి చెందిన అన్నాలదాస్ శ్రీనివాస్ ను అరెస్ట్ చేసి, జ్యూడిషల్ కస్టడీకి పంపించినట్లు వేములవాడ సీఐ కరుణాకర్ తెలిపారు. వివరాలలో కేళితే అన్నాలదాస్ శ్రీనివాస్ కు బూర దీపతో గత 3సంవత్సరా ల క్రితం వివాహ మైంది. వారికి ఇద్దరు అమ్మాయిలు. దాదాపు 2 సంవత్సరాల నుండి భార్య దీపను వేదిస్తున్నాడు. మార్చి 17న రాత్రి 11 గంటల సమయంలో శ్రీనివాస్ మద్యం సేవించి, భార్య దీపను బీర్ సీసాతో తల, ముక్కు, కడుపులో దాడి చేశాడు. దీంతో దీపకు రక్తపు గాయాలు అయ్యాయి. అడ్డుగా వచ్చిన దీప తల్లిని చేతులతో దాడి చేసి, పారిపోయాడు. దీనిపై మార్చి 18న బాధితురాలు దీప పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో జగిత్యాల రహదారి మార్గంలో వెహికల్ చెకింగ్ చేపట్టాగా, నిందితుడు అన్నాలదాస్ శ్రీనివాస్ పోలీసులకు పట్టుబడ్డాడు.

## చోరీ కేసులో నిందితుల అరెస్ట్

వేములవాడ, మార్చి 24, (ప్రజాజ్యోతి): వేములవాడ అర్బన్ మండలం ఆరేపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో చోరీ కేసులో నిందితులు పెద్దపల్లి జిల్లా హన్మంతునిపేటకు చెందిన శ్రీధండాపాణి అనిల్, కాల్వ శ్రీరాంపూర్ కు చెందిన రాచర్ల రాజమల్లులను పట్టుకున్నట్లు సీఐ కరుణాకర్ తెలిపారు. వివరాలలో కెలితే మార్చి 21న ఆరెపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో 7 గ్రాముల బంగారు పుస్తెలు, 6 గ్రాముల వెండి మట్టెలు, 1000 రూపాయలు నగదు చోరీ జరిగింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మార్చి 22న సాయంత్రం 5.30 నిముషాలకు ఆరెపల్లి వద్ద పోలీసులు చెకింగ్ చేపట్టగా, అను మానస్పదంగా కనిపించిన వారిని పట్టుకున్నారు. ఇద్దరినీ విచారించగా దొంగతనం చేసినట్లు నేరం అంగీకరించారు. ఆభరణాలను రికవర్ చేసి, నిందితులను అనిల్, రాజమల్లును జ్యూడిషల్ కస్టడీ పంపించినట్లు సీఐ కరుణాకర్ ఒక ప్రకట నలో పేర్కొన్నారు.

## హవాయి కార్చిచ్చు మృతులకు ప్రగాఢ సానుభూతి

**నివాళులర్పించిన రైతు సంఘం నాయకుడు పురుషోత్తం రెడ్డి**



మంథని, మార్చి 24 (ప్రజా జ్యోతి) : అమెరికాలో హవాయి కార్చిచ్చు ప్రమాదంలో చనిపోయిన మృతులకు హవాయి మాయి దీవులలో మంథని డివిజన్ రైతు సంఘం నాయకుడు మూల పురుషోత్తం రెడ్డి ఆదివారం ఘనంగా నివాళుల ర్పించారు.ఈ ప్రమాదంలో ఎందరో అసువులు బాసారు .అమెరికా పర్యటనలో ఉన్న మూల పురుషోత్తం రెడ్డి ప్రమాద స్థలికి వెళ్లి మృతి చెందిన వారికి అంజలి ఘటించిప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో భారతీయులు ఎందరో మృతి చెందారు. ప్రమాదంలో మృతి చెందిన వారు ఏ దేశానికి చెందిన వారైనా సానుభూతి సంతాపం తెలపడం భారతీయ సంస్కృతిలో భాగమని ఈ సందర్భంగా పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు.

## నేడు లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం



ఇల్లంతకుంట మార్చి 24 (ప్రజా జ్యోతి)మండలంలోని ముస్కాని పేట గ్రామంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం రోజున ధ్వజారోహణ, యాగశాల ప్రవేశం, ఎదుర్కొల్లు నిర్వహిం చారు. నేడు కల్యాణోత్సవం జరుపబడునని భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణోత్సవాన్ని కనులర వీక్షించి లని ఆలయ పూజారి లక్ష్మీనరసింహ దాసు తెలిపారు.

# రైతులకు మద్దతు ధర ప్రకటించాలి

గోదావరిఖని, మార్చి 24 (ప్రజా జ్యోతి): రైతులకు మద్దతు ధర ప్రకటించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు.ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌర స్తాలోని హెచ్ ఎం ఎస్ కార్యాలయంలో రైతు సమస్యల సాధన సమితి ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహిం చారు.తెలంగాణ రైతు సంఘాలు నేత వర్ణ వెంకట రెడ్డి మాట్లాడుతూ భూ సంస్కరణల్లో ట్రస్ట్లలు , దేవాల యాలు, తోటలు తదితర విభాగాల లో మినహాయిం పులు ఇచ్చి పాలకులు భూ సంస్కరణలను నీరు గార్చారని ఆవేదన వ్యక్తం చేశారు.స్వామి నాథన్ సిఫార్సులు అమలు చేయాలని, మద్దతు ధర ప్రకటించా లని డిమాండ్ చేశారు.ఏ పంట వేయాలి అనే విషయంలో రైతుకు స్వేచ్ఛ లేకుండా పోయిందని ,పెట్టు బడి దారులకు అవసరమైన పంటలను పండించాల్సిన దుస్థితి రేతుకు ఏర్పదిందని వాపోయారు.రైతులకు మార్కెట్లో కూడా అన్యాయం జరుగుతుందన్నారు. రైతు సంఘం నాయకులు ముడి మాడుగుల మల్లన్న మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగ భూమిని వ్యాపారాలకు ధారాదత్తం చేసేలా పాలకులు నిర్ణయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ రాష్ట్రంలో గతంలో లక్షకు పైగా చెరువులు ఉండేవని, నిజాం సాగర్ లాంటి ప్రాజెక్టులు కూడా నాటి పాలకులు అనాడు ఏర్పాటు చేశారన్నారు. ఇపుడు 34వేల చెరువులకు దిగజార్చా రని, రైతులకు చేయూత ఇవ్వాల్సిన పాలకులు వారిని అణచివేతకు గురిచేశారని మండి పడ్డారు.హెచ్ ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ విభజన రాజకీయం చేస్తున్న తీరు వల్లనే అనేక సమస్యలు వస్తున్నాయని విమర్శించారు. తమ యూనిట్ ఎల్లప్పుడూ రైతు పక్షమే ఉంటుందని అన్నారు.కొడిపుం జుల రాజన్న మాట్లాడుతూ పాలకులు సబ్సిడీలు తొల గించడం వలన రైతాంగంలో సంక్షోభం ఏర్పడింది అన్నారు.సింగరేణికి భూమిని ఇచ్చిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని,పని పూర్తి అయిపోయిన తరువాత తిరిగి



సాగు భూమిని రైతులకు అందించాలని,అసైన్డ్ భూములు బడుగు బలహీన దళిత వర్గ రైతులకు పంచాలని,రైతు నల్ల చట్టాలు రద్దు చేయాలని,స్వామినా థన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏలేశ్వరం వెంకటేశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావే శంలో నాయకులు ఎరుకల రాజన్న,సుదర్శన్,దుర్గం నర్సయ్య, నేదునూరి నరేష్,గుమ్మడి ఎంకన్న,దుర్గం నగేశ్ పాల్గొన్నారు.

# మోత్కూలగూడెం వాసికి వైద్య శాఖలో రాష్ట్ర స్థాయి అవార్డు

**టి.బి ల్యాబ్ సూపర్ వైజర్ గా ఉత్తమ సేవలు**
**మిగితా ఉద్యోగులకు**
**ఆదర్శం గా విధుల నిర్వహణ**

జమ్మికుంట, మార్చి 24(ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కూలగూడెం కు చెందిన పొనగంటి సంపత్ పటేల్ పెద్దపల్లి జిల్లా డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో టి.బి ల్యాబ్ సూపర్ వైజర్ గా విధులు నిర్వహిస్తు వారు అందించిన సేవలకు గాను ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మార్చి 24న హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి ఆవరణములో అవార్డు అందుకున్నారు..హైదరాబాద్ లోని గాంధీ ఆసుపత్రి ఆవరణములో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్




ఫెయిర్ అధికారి రవీందర్ నాయక్, తెలంగాణ రాష్ట్ర ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ సుమలత ఆధ్వర్యములో తెలంగాణ రాష్ట్ర టి. బి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం చేతుల మీదుగా టి. బి ల్యాబ్ సూపర్ వైజర్ గా పొనగంటి సంపత్ రెండవసారి రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డును అందుకున్నారు. సంపత్ పటేల్ చేస్తున్న సేవకు ఇది నిదర్శనమని, ప్రతి కేసును ఇంటిపేరుతో సహా గుర్తుంచుకొని ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తారని పెద్దపల్లి జిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, డా.సుధాకర్ రెడ్డి(ఎస్టీఈపీ) కొనియాడారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యములో వారిని ఘనంగా సన్మానించారు.తమ గ్రామ నివాసి ఇలా రెండవ సారి రాష్ట్రస్తాయి అవార్డు పొందడం చాలా సంతోషదాయక మని, సంపత్ పటేల్ సేవలు ప్రశంసనీయమని మోత్కూ లగూడెం చెందిన డాక్టర్ ఊద్దుల సురేష్, డాక్టర్ కామిశెట్టి కిషోర్, పలువురు గ్రామ పెద్దలు,తోటి మిత్రులు,కుటుంబ సభ్యులు సంపత్ పటేల్ కు అభినం దనలు తెలిపారు.

# సింగరేణి పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం

**ఏప్రిల్ లో జనరల్ బాడీ సమావేశం**
**టీబీజీకేఎస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి**

గోదావరిఖని, మార్చి 24 (ప్రజా జ్యోతి): సింగరేణి సంస్థ పరిరక్షణకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడి పనిచేస్తుందని ఆ సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ మిరియాల రాజిరెడ్డి తెల్చి చెప్పారు. ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో యూనియన్ కార్యక ర్తల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మిక హక్కుల సాధన కోసం దశలవారీగా ఉద్యమ కార్యాచరణను అమలు చేయను న్నట్లు వెల్లడించారు. వర్కింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు 30 మంది సభ్యులతో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చర్చల కమిటీ ప్రతినిధులు, కేంద్ర కమిటీ కార్యవర్గ సభ్యులు, వివిధ డివిజన్ల ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు ఉంటారని , కార్మిక సంఘం నిబంధనల మేరకు యూనియన్ కార్యకలాపాలు కొనసా గిస్తూ, కార్మిక వర్గ సంక్షేమం, కార్మిక కుటుంబాల సంక్షేమానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. రానున్న కాలంలో గని స్థాయి నుంచి కేంద్ర కమిటీ వరకు నూతన నాయకత్వాన్ని ఎన్నుకుంటామని,ఏప్రిల్ లో యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించనున్నట్లు రాజిరెడ్డి తెలిపారు. శనివారం జరిగిన సమావేశంలో పరువు తీర్మానాలు చేశామన్నారు. సింగరేణి సంస్థలో కొత్తగా ఉద్యోగాలు కల్పించడానికి అనుగుణంగా సింగరేణి సంస్థ ఆధ్వర్యం లోనే కొత్త గనులు ప్రారంభించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభు



త్వాలపై ఒత్తిడి పెంచే విధంగా పోరాట కార్యక్రమాలను చేపట్టాలని తీర్మానించినట్లు రాజిరెడ్డి చెప్పారు.ఈ సమా వేశంలో స్టీరింగ్ కమిటీ నాయకులు నూనె కొమురయ్య ,మాదాసి రామమూర్తి, పర్ల పల్లి రవి, ఎల్ .వెంకటేష్, వడ్డేపల్లి శంకర్, చెల్పూరి సతీష్ ,చెలుకలపల్లి శ్రీనివాస్, పల్లె సురేందర్, సర్వోత్తమ్ రెడ్డి ,పులిపాక శంకర్, బొగ్గుల సాయి ,ఉప్పులేటి తిరుపతి ,గడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నూతన స్పోర్ట్స్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్ మార్చ్ 24( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్టార్ స్పోర్ట్స్ షాప్ ను ఆదివారం ప్రారంభించి యజమాని రవి ని అభినందించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ అంతటి అన్నయ్య గౌడ్ సాయిరి మహేందర్ కిషోర్ కుమార్ కౌన్సిలర్ దున్నపోతు రాజన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు



### గంగాపురిలో పగిలిన
## మిషన్ భగీరథ ప్రధాన గ్రిడ్ పైప్ లైన్
**వృధా పోతున్న త్రాగు నీరు**
**పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు**



మంథని, మార్చి 24 (ప్రజాజ్యోతి): మంథని మునిసిపాలిటీ పరిధిలోని గంగాపురి స్టేజి నుండి ముత్తారం వైపు వేసిన మిషన్ భగీరథ ప్రధాన గ్రిడ్డు పైప్ లైన్ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు పగిలిపోవడంతో నీళ్లు వృధాగా పోతున్నాయి. వృధాగా పోతున్న నీటితో గంగాపురిలోని డ్రైనేజీలు మురుగు నీటితో నిండి పొంగిపొర్లుతున్నాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్ ను మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## కొండగట్టు ఆంజనేయస్వామి క్షేత్రంలో 12వ గిరిప్రదక్షిణ



మల్యాల, మార్చి 24 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు పుణ్యక్షేత్ర 12 వ గిరి ప్రదక్షిణ ఆదివారం చిలుకూరులోని వేంకటేశ్వరస్వామి ఆలయ పూజారి ఆత్మరాం సురేశ్ మహరాజ్ నేతృత్వంలో 100 మంది సాధువులు,800 వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మల్యాల మండలం మరియు కొండగట్టు స్థానిక భక్తులు పాల్గొన్నారు.వారికి మార్గ మధ్యలో మజ్జిగ,మంచి నీరు,అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి కూలర్ అందజేత



సుల్తానాబాద్, మార్చ్ 24 ( ప్రజా జ్యోతి): నిరుపేద ఆడబిడ్డ వివాహానికి చేయూతన అందించారు ఆ దంపతులు మండలంలో ఎక్కడ నిరుపేద వివాహం జరిగిన దేవాలయాల నిర్మాణం చేపట్టిన తమకు ఉన్నంతలో ముందుండి మరొకరికి సేవ అందించడమే లక్ష్యంగా జీవిస్తున్న దంపతులు. వివరాలకు వెళితే సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ అంబేద్కర్ కాలనీకి చెందిన కల్లేపల్లి లక్ష్మణ్ కూతురు వివాహానికి పెద్ద మనసుతో మండల కేంద్రానికి చెందిన అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అమ్మాయి వివాహానికి కూలర్ అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు లక్ష్మణ్ కూతురు వివాహానికి కల్లేపల్లి దేవేందర్ అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ ను సంప్రదించగా స్పందించిన దంపతులు కూలర్ ను ఆదివారం అందించారు.

## మాలజంగం మహేశ్వర సంఘం కార్యవర్గం ఎన్నిక



రాజన్న సిరిసిల్ల, మార్చి 24, (ప్రజాజ్యోతి): మాలజంగం మహేశ్వరుల సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కార్య వర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆరె సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఏరుపుల, రాజేశం, కోశాదికారిగా కందూరి సత్య లింగం, కార్య నిర్వహణ అధ్యక్షులుగా చిదిరి ప్రభుస్వామిని ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా కూరుకుంట్ల శ్రీశైలం, ఆరే భిక్షపతిలు ఉన్నారు.

# రాజ్యాంగ హక్కులు అందరికీ వర్తింపచేయాలి

**సమత సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**





గోదావరిఖని, (ప్రజాజ్యోతి), మార్చి 24: భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు అందరికీ వర్తింపచేయాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న ఆధ్వర్యంలో గోదావరిఖని హెచ్ఎంఎస్ ఆఫీసులో నిర్వహించిన రైతు సమస్యల అవగాహన సదస్సుకి నగేష్ హాజరై మాట్లాడారు. దేశంలోని ప్రజలందరికీ అన్నం పెట్టే రైతన్న లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అంటే దానికి కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమేనని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఏజెన్సీ దళిత రైతులకు పుట్టిన భూమిపై హక్కులు లేక, రాజకీయ రిజర్వేషన్ లేక, ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలైనటువంటి బ్యాంకు రుణాలు సబ్సిడీ విత్తనాలు, రైతుబంధు రైతు బీమా మొదలైన పథకాలు అందక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని ఆవేదన చెందారు. ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంత దళిత రైతులకు భూమిపై హక్కులు కల్పించి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్, రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర నాయకులు వర్ణ వెంకటరెడ్డి, ఎరుకల రాజన్న,నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం మాజీ అధ్యక్షులు దుర్గం నరసయ్య, దళిత లిబరేషన్ ఫ్లాంట్ నాయకులు మార్వాడి సుదర్శన్, సామాజిక ఉద్యమకారులు పోరెడ్డి వెంకటరెడ్డి ప్రముఖ కవి రచయిత స్నేహ సాహితీ గ్రంధాలయ చైర్మన్ ఏలేశ్వరం వెంకటేష్, సిపిఎం ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కోడిపుంజుల రాజన్న ,రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడి వెంకన్న , రైతులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు

**యజ్ఞాచార్యులు సముద్రాల శ్రీరామాచార్యులు**



కోరుట్ల మార్చ్ 24 ప్రజా జ్యోతి: కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ లో గల శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీలక్ష్మి నారాయణ స్వామి దేవాలయ పంచాదశ వార్షికోత్సవ పంచాహ్నిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం మూర్తి మంత్ర హవనం సముద్రాల శ్రీరామమాచార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించరు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కోరుట్ల పట్టణ పరిసర గ్రామాల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను తిలకించి తీర్థ ప్రసాదాల అన్న ప్రసాదాన్ని స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు. గత మూడు రోజుల నుంచి స్వామివారికి నిత్య పూజతో పాటు అభిషేకాలు నిర్వహిస్తున్నారు, స్వామివారి వైదిక నిర్వహణలో విజ్ఞాయగా చార్యులు వేతోప్తంగా వేదాలను చదువుతూ విజ్ఞ్యాగాధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సముద్రాల శ్రీరామాచార్యులు ఆలయ ప్రధాన అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి అర్చకులు శ్రీనివాసాచార్యులు శివ కుమారాచార్యులు మాధవాచార్యులు శ్రీకాంతాచాలు సిద్దిక్ చౌటుకూరి అంజయ్య గౌడ్ ముత్యాల గంగాధర్ వెంకటేశ్వర్ రావు కోటగిరి మహేష్ గంగాధర్ పురుషోత్తం చిలుక గంగాధర్ రంగు రమేష్ శ్రీనివాస్ సతీష్ భూమయ్య చందు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం లక్ష్మీవేంకటేశ్వరుడి కల్యాణం





కథలాపూర్, మార్చి 24(ప్రజాజ్యోతి): మండల పరిధిలోని తకళ్ళపెల్లి గ్రామంలో ఆండాళ్ సమేత శ్రీలక్ష్మివేంకటేశ్వర స్వామి కళ్యాణం కమనీయం.. రమనీయంగా నిర్వహించారు. శ్రీవారి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీనివాసుని విశేష కల్యాణాన్ని జరిపించారు. వేద పండితులు మంత్రోచ్ఛారణతో పాటు కళ్యాణం విశిష్టతను, దాని వల్ల కలిగే మంచిని అర్ధాలతో సహా వివరించారు. శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం నిర్వహణకు మహాక్షేత్రాన్ని విద్యుత్ దీపాలు, పుష్పాలతో అలంకరించారు. స్వామివారి కళ్యాణానికి ముందు దేవతామూర్తులకు వేదపండితులు చక్రస్నానం జరిపించారు. ఉదయం నిత్య అర్చన, తోమాల సేవ అనంతరం ఉత్సవ మూర్తులను పాలు, పెరుగు, తేనే, సుగంధ ద్రవ్యాలతో, అభిషేకం, చూర్ణ, గంధోత్సవం, అలంకరణ సేవ, మహామంగళ హరతి వంటి విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి అర్చకుల వేదమంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల నడుమ కళ్యాణ తంతును జరిపించారు. మహోత్సవానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరవ్వగా పూర్ణకుంభతో స్వాగతం పలికారు. బీఆర్ఎస్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపెల్లి వినోద్ కుమార్ ఉత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కల్యాణం అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ జిల్లా సత్యం, మాజీ సర్పంచ్ మొలిగే లక్ష్మి శ్రీనివాస్, ఎంపిటిసి లక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఖబర్దార్ కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

**మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు ఎగ్గెటి సందానందం**



జమ్మికుంట,మార్చి24 (ప్రజా జ్యోతి ): తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఒళ్ళు,నోరు జాగ్రత్తగా పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని జమ్మికుంట మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు ఎగ్గెటి సదానందం హెచ్చరించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఓటు వెయ్యకపోతే కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంటామని ప్రజలను బెదిరించి ప్రలోభాలకు గురిచేసి గెలిచినటువంటి కౌశిక్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి కష్టపడుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ ఎదిగినటువంటి మంత్రి పొన్నం ప్రభాకర్ నీ విమర్శించడం తనకు తగదన్నారు. గతం లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా ఒకసారి పోటీ చేసి డబ్బులకు,పదవికి ఆశపడి పార్టీ మారినటువంటి కౌశిక్ రెడ్డి నికార్సైన తెలంగాణ ఉద్యమ కారుని విమర్శించడం అంటే దయ్యాలు వేదాలు వాళ్ళించినట్లు ఉందాని,కాంగ్రెస్ నాయకుల పైన ప్రభుత్వం పైన అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే నియోజకవర్గంలో తిరిగే పరిస్థితి ఉండదని, రానున్న ఎలక్షన్ లో బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మేకమళ్ళ అశోక్, సీనియర్ నాయకులు సాంబశివరెడ్డి. ఎగేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల నుండి అధిక వసూల్లు!

**ఇండియా ప్రజాబంధు పార్టీ జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం**

గంభీరావుపేట మార్చి 24 (ప్రజా జ్యోతి): టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఇండియా ప్రజాబంధు పార్టీ జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం.. ఆదివారం న గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. టెట్ 2024 పరీక్ష ఫీజులను విద్యాశాఖ భారీగా పెంచింది గత కేసిఆర్ ప్రభుత్వంలో ఒక పరీక్ష ఫీజు రూ 200 వందలు ఉండే రెండు రాస్తే 400 రూ మాత్రమే తీసుకోవడం జరిగింది. అయితే త్వరలో జరిగే టెట్ పరీక్ష ఫీజు ఒకటి రాస్తే 1000 రూ. రెండు రాస్తే 2000 రూ.వరకు పెంచడం జరిగింది ఇది సరికాదనీ పెంచిన ఫీజుల వల్ల నిరుపేద మధ్య తరగతి అభ్యర్థులపై అధిక భారం పడుతుంది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ నిరుద్యోగుల కోసం ఏ పరీక్ష రాసిన దానికి ఫీజు లేకుండా ఉచితంగా రాసే విధంగా ఏర్పాటు చేస్తామని చెప్పి. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున ఫీజులు పెంచడం సరికాదు దీని ద్వారా అభ్యర్థులపై పెను భారం పడుతుంది తక్షణమే




టెట్ ఫీజు తగ్గించాలని మీరు ఇచ్చిన మాట నిలబెట్టుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని న్యాయం చేయలేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని దోసల చంద్రం డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా దరఖాస్తు చేసుకునే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖకు ఆదేశాలు ఇవ్వాలని ఇవ్వలేని పక్షాన టెట్టు అభ్యర్థుల పక్షాన పోరాటం చేస్తామని ఇండియా ప్రజాబంధు పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## కోల్వాయి గ్రామంలో డెంటల్ హెల్త్ క్యాంపు

బీరుపూర్, మార్చి 24 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండలం కోల్వాయి గ్రామంలో భారత్ డెంటల్ ఇంప్లాంట్ సెంటర్ హాస్పిటల్ డాక్టర్ నయీమ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. కోల్వాయి గ్రామంలోని ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 150 మంది రోగులను పరీక్షించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. దంతాలకు సంబంధించిన ఏ అనారోగ్య సమస్యలు ఉన్నా డాక్టర్ ను వెంటనే సంప్రదించి దంత సమస్యల నుండి రక్షించుకోవలని డాక్టర్ నయీమ్ సలహాలు సూచనాలు చేశారు. జగిత్యాల పట్టణంలోని బైపాస్ చౌరస్తా గొల్లపల్లి రోడ్డులో భారత్ డెంటల్ ఇంప్లాంట్ సెంటర్ హాస్పిటల్ ను సంప్రదించలని వైద్య ఖర్చుల మొత్తంలో 40 శాతం మినహాయింపు ఉంటుందని డాక్టర్ తెలిపారు.

## డిసిఆర్బిలో ఎస్ ఐ గా పనిచేస్తున్న వెంకట్ రావు సస్పెండ్

జగిత్యాల క్రైమ్ మార్చి 24 (ప్రజా జ్యోతి) : డి సి ఆర్ బి లొ పనిచేస్తున్న వెంకట్ రావు కొడిమ్యల పోలీస్ స్టేషన్ లొ ఎస్ ఐ గా విధులు నిర్వర్తించే సమయంలో మహిళా కానిస్టేబుల్ తో అసభ్యంగా ప్రవర్తించినందుకు గాను వచ్చిన ఆరోపణల నేపథ్యంలో క్రమశిక్షణ చర్యలో భాగంగా ఎస్ ఐ వెంకట్ రావు ను సస్పెండ్ చేస్తూ మల్టీ జోన్ –1 ఐ జి ఉత్తర్వులు జారీ చిసినట్లు సమాచారం.

### కల్యాణానికి ముస్తాబైన

## ధర్మపురి లక్ష్మీ నరసింహ ఆలయం

రుద్రంగి మార్చ్ 24 ప్రజా జ్యోతి: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని శ్రీ ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని గంగపుత్ర సంఘం సభ్యులు తెలిపారు.. వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కళ్యాణాన్ని వీక్షించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని గ్రామ ప్రజలను కోరారు..స్వామి వారి కల్యాణం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని కావున భక్తులు అధికంగా తరలివచ్చి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు..

## అనాధ పిల్లలకు పండ్లు వితరణ

జ్యోతినగర్, (ప్రజా జ్యోతి), మార్చి 24: ఆమూల పరశురాం 34వ వర్ధంతి సందర్భంగా రామగుండం తబిత ఆశ్రమంలోని అనాధ పిల్లలకు అంతర్గాం జెడ్పిటిసి ఆముల నారాయణ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆముల పరశురామును స్మరించుకుంటూ వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు . అనంతరం మాట్లాడుతూ తన సోదరుడు 1990లో హత్య గావింపబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు రాత్రి బడిలో చదువు విలువలు నేర్పించి దళిత బహుజనలు చదువుతూనే వాళ్ళు ప్రగతి సాధిస్తారని ప్రతి ఒక్కరికి వివరించి వారందరికీ వెన్నుదన్నుగా నిలచిన విషయాన్ని నిలచిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కోల లక్ష్మణ్ మహేందర్ రెడ్డి బోయపోతు మల్లేష్ సొల్లు రాజు ఆమూల పరుశురాం పాల్గొన్నారు





## బీఎస్పీకి పిట్టల భూమేష్, లింగంపల్లి మధుకర్ రాజీనామా

సిరిసిల్ల, మార్చి 24, (ప్రజాజ్యోతి): బహుజన సమాజ్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ పిట్టల భూమేష్ ముదిరాజ్, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు లింగంపల్లి మధుకర్ రాజీనామా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన మహనీయుల పోరాటాలను తెలుసుకుని, గత రెండున్నర దశాబ్దాల పాటు బహుజన సమాజ్ పార్టీలో కొనసాగామని తెలిపారు. జాతీయ రాజకీయాల్లో బెహెన్జీ మాయావతి నాయకత్వంపై అపారమైన గౌరవం ఉందని, రాష్ట్ర రాజకీయ పరిణామాల వలనే పార్టీని వీడాల్సి వస్తుందని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో బహుజన వర్గాలైన బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలను రాజకీయంగా సంఘటితం చేయడానికి రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రత్యామ్నాయ పోరాటాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. వాటితో పాటు బహుజన సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల రాజ్ కుమార్, జజ్జరి నర్సయ్య ముదిరాజ్, సామల వెంకన్న, మకుటం శ్రీనివాస్ ముదిరాజ్, ఎల్లారెడ్డిపేట మండల కో–ఆర్డినేటర్ గునిగంటి చిరంజీవి తదితరులు తన వెంట రాజీనామా ప్రకటించారు. వారి రాజీనామా లేఖలను బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కో–ఆర్డినేటర్ మంతాపురం బాలయ్య, అధ్యక్షులు మంద ప్రభాకర్ పంపిచినట్లు తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కామ దహన కార్యక్రమం

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 24 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోశనివారం రాత్రి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కామ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి , పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, కార్యదర్శి ఎలిమి రవికుమార్, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ,సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్, వాసవి దేవాలయ కమిటీ అధ్యక్షులు చాడ సురేష్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, విద్యా కమిటీ కార్యదర్శి బండారిసదాశివకుమార్, యువజన సంఘం అధ్యక్షులు చకినం కేదార్నాథ్, సాంస్కృతిక అధ్యక్షులు చింత లవ కుమార్, వాసవి దేవాలయం కార్యదర్శి చిటిమెల్ల శ్రీనివాస్, లతో పాటు కమిటీ సభ్యులు ఆర్యవైశ్య సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు

సుల్తానాబాద్ మార్చ్ 24( ప్రజా జ్యోతి) ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో ఈనెల 28వ తేదీన గురువారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు నిర్వహిస్తున్నట్టు రెడ్డి సంఘం చైర్మన్ బద్దం మల్లారెడ్డి తెలియజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా అన్ని రకాల ఏర్పాట్లు సంఘం సభ్యులతో కలిసి చేసినట్లు తెలిపారు గ్రామంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఉగాది ముందు పోచమ్మ బోనాలు నిర్వహించడం ఆనవాయితీగా రావడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

మెట్ పల్లి ప్రతినిధి ( మేడిపల్లి) మార్చ్ 24 (ప్రజా జ్యోతి) : భీమారం మండలం గోవిందరం గ్రామంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..ఈ సందర్భంగాస్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం వేద పండితులు ప్రభుత్వ విప్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, భీమవరం మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల శేఖర్, నర్సయ్య, ప్యాట నారాయణ, పుల్లూరు దేవయ్య, లింగయ్య, పరంధాం, వెంకటేష్, గ్రామ వి డి సి సభ్యులు నరేష్, రాజేష్ ,సురేష్, అశోక్ రావు, రాజు, రమేష్, లక్ష్మణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తికి 14 రోజుల రిమాండ్



ముస్తాబాద్ మార్చి 24(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం రాంరెడ్డి పల్లి గ్రామంలో ఇస్లావత్ భాస్కర్ తండ్రి నర్సింగ్ గ్రామం మద్దూర్ కొండాపూర్ మండలం దూలిమెట్ల జిల్లా సిద్దిపేట అనునతడు ఎలాంటి అనుమతులు లేకుండా తన టిప్పర్ వాహనంలో TS12U4693లో మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా ఆదివారం తెల్లవారుజామున పట్టుకొని నేరస్తున్ని సిరిసిల్ల న్యాయమూర్తి ముందు హాజరు పరచగా నేరస్తుడికి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారని తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ముస్తాబాద్ ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం లో శాంతి యజ్ఞం

**వైభవంగా వెంకటేశ్వర స్వామి వారి ఎదురుకోలు**



మెట్ పల్లి ప్రతినిధి (ఇబ్రహీంపట్నం) మార్చ్ 24 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని అతిపురాతన శ్రీ లక్షి వెంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అదివారం ఆలయంలో యజ్ఞ అర్చకులు చక్రపాణి నర్సింహమూర్తిచార్యులు స్వామివారి మూలవిరాటు,ఉత్సవమూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు, ఆలయంలోని యజ్ఞ మండపంలో స్వామి వారిని అవహనం చేసి శాంతి యజ్ఞం నిర్వహించారు.అనంతరం స్వామి వారి పల్లకి సేవ ఎదుర్కోలు కార్యక్రమం జరిగింది.స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మంత్ర రాజం శ్రీనివాస్చార్యులు,మంత్రరాజం జానకిరామకృష్ణ చార్యులు, మంత్రరాజం అరవింద్ కృష్ణాచార్యులు, సాముజి నవిన్ చార్యులు ,మంత్రరాజం శ్రీహరి చార్యులు,మాజీ సర్పంచ్ సున్నంనవ్యశ్రీ,నాయకులు సున్నం సత్యం,పెంటలింబద్రి,రాధరపు దేవదాస్, మాలేపు శ్రీనివాస్ ,అలయకమిటీచైర్మన్అరెనరేంధర్,కుమ్మరిపెల్లి మల్లేష్, దోనికెన మహేందర్,కనపర్తి సురేష్ ,కట్కంనారాయణ,తులి, శ్రీధర్ ,రాధరపు ప్రవీణ్ ,బస మల్లేష్,బర్మ రాజు,గుడ్ల అశోక్, భూక్యా బాపులాల్, శంకర్, జితేందర్ , గంగారాం, చిన్న రాజం, రెడ్డి, లాస్మన్న భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శివ కళ్యాణం ఉత్సవాలకు రాజన్న ఆలయం ముస్తాబు

వేములవాడ, మార్చి 24, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం శివ కళ్యాణం ఉత్సవాలకు ముస్తాబయింది. మార్చి 27వ తేదీ బుధవారం నుండి మార్చి 31వ తేదీ ఆదివారం వరకు 5 రోజులపాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. మార్చి 28న గురువారం 10.50 నిమిషాల నుండి 12.55ల వరకు శ్రీపార్వతీరాజరాజేశ్వర స్వామివార్ల కళ్యాణ మహోత్సవమునకు ఆలయంలో యాగశాల, ఇతరత్రా ఏర్పాటుచేశారు. మార్చి 30 శనివారము రోజున సాయంత్రం 3.05 నిమిషాల నుండి శ్రీస్వామివారి రథోత్సవము నిర్వహించనున్నారు.

